----- కాంగ్రెస్ లో ఎవరి చేరిన -----

రాజకీయ ప్రత్యర్ధి గానే చూస్తాం: మంత్రి

విశాలాంధ్ర -చిత్తూరు: కాంగ్రెస్ పార్టీలో ఎవరు చేరిన రాజకీయ ప్రత్యర్థి గానే చూస్తామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. గురువారం చిత్తూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీకి వ్యతిరేకంగా పనిచేసేవారిని మేము ప్రతిపక్షంగా చూస్తామన్నారు. చంద్రబాబు నాయుడు సోనియా గాంధీల మనస్తత్వం కుటుంబాలను మనుషులను చీల్చేరకమని ఆరోపించారు . ఎవరు ఏ పార్టీలు చేరిన జగన్మోహన్ రెడ్డిని ఎన్ని ఇబ్బందులు పెట్టిన భరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ టిడిపి లో చేరిన వైసిపికి ఎలాంటి నష్టం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి వైసిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.జడ్పిటిసిగా గెలవలేని ఎమ్మెస్ బాబును మేము ఎమ్మెల్యేగా గెలిపించమన్నారుఎవరో రెచ్చగొట్టే మాటలు విని ఎంఎస్ బాబు మాట్లాడడం బాధాకరమన్నారు. ఎమ్మెస్ బాబు ఆత్మ విమర్శ చేసుకుని తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీకి పనిచేయాలని హితవు పలికారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 5 జనవరి 2024 8పేజీలు

రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్‌ల కోసం రూ.83,556 కోట్లు

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చిత్తూరులో ఘనంగా పింఛన్ల పంపిణీ కానుక

విశాలాంధ్ర -చిత్తూరు: ఎన్నికల మ్యానిఫెస్టో లో చెప్పిన ప్రతి హామీని ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో వై ఎస్సార్ పింఛన్ల పంపిణీ కానుక జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతలకు రూ. 3వేలు పింఛన్ అందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 08 వరకు పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 99.5 శాతం నెరవేర్చారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హుల బ్యాంక్ ఖాతాలకు నగదును నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. పేదరికాన్ని మాత్రమే అర్హతగా నిర్ణయించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత 5 సం.ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.83,556 కోట్లు పెన్షన్ ల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెలా ఒకటవ తేదిన పెన్షన్ దారుల ఇంటి తలుపు తట్టి వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేసే వారన్నారు. పేదవారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన సాగిస్తున్నారన్నారు. పాడి రైతులను ఆదుకునే విధంగా పాల మద్దతు ధరను పెంచడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు సేవలందించడానికి మంత్రి స్థాయి నుండి క్రింది స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నామ న్నారు. జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పేదల కష్టం విన్నాను, నేను ఉన్నాను అని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 66 లక్షల సామాజిక పింఛన్ లను మంజూరు చేసి నెలకు దాదాపు రూ. 1,200 కోట్లు ఖర్చు చేస్తు న్నారన్నారు. గతంలో పింఛన్ కొరకు అర్హతగా ఉన్న 65 సం.ల వయసును 60 సం. లకు తగ్గించి పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నా రన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు అమ్మ ఒడి, వై.యస్. ఆర్ ఆసరా, వై. యస్. ఆర్ చేయూత, జగనన్న తోడు, సున్నా వడ్డీ,

2లో

మాటపై నిలబడే నాయకుడు మన జగనన్న

ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ రూ.3000లకు పెంచి అందిస్తున్నారు

దేశంలోనే ఇదే ప్రధమం: మంత్రి ఆర్.కె.రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి జగనన్న మాట తప్పడు, మడమ తిప్పడు అని మరో సారి నిరూపించుకున్నారన్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడా శాఖా మంత్రి ఆర్.కె. రోజా అన్నారు పెన్షన్లు పెంచి రూ.3 వేలు ఇస్తుండటాన్ని పురస్కరించుకొని గురువారం పుత్తూరు మున్సిపల్ పరిధి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణలో మున్సిపాలిటీకి సంబంధిత పెన్షన్ల పంపిణీని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్బముగా సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ జగనన్న మాటిస్తే దానికి తిరుగులేదన్నారు. జగనన్నకు అవ్వాతాతలపై ఉన్న అభిమానానికి నిదర్శనమన్నారు. మహానేత వైఎస్సార్ పాలనలోనే అర్హులందరికీ వితంతు, వృద్ధ్యాప్య, వికలాంగ పింఛన్లు ఇవ్వడం ప్రారంభమైందన్నారు చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటిల పేరుతో అర్హులు సంఘ మందికి పెన్షన్స్ తీసేశారని విమర్శించారుఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగనన్న సచివాలయ, వాలంటరీ వ్యవస్థను తీసుకు వచ్చి అవినీతి లేకుండా మీకు పెన్షన్ ఇస్తున్నారన్నారు చంద్రబాబు 39 లక్షల మందికి రూ. వెయ్యి పెన్షన్ ఇచ్చేవారని, అందుకు 400 కోట్లు మాత్రమే ఖర్చు అయ్యేదన్నారు జగనన్న ఇచ్చిన హామీని చూసి ఎన్నికల ముందు మాత్రమే రూ. 2వేలు పెన్షన్ అందించారన్నారు. అయితే జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక 66.34 లక్షల మందికి 1,968 కోట్ల రుపాయలు పెన్షన్‌గా అందిస్తున్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ నుంచి కమ్యూనిస్టుల వరకు బీజేపీ నుంచి టీడీపీ వరకు, ఏపీ నుంచి యూపీ వరకు ఎంతో మంది నాయకులు పాలించారని ఎవ్వరూ రూ. 3వేలు పెన్షన్ ఇవ్వలేదన్నారు చంద్రబాబు పాలనలో చనిపోతేనే నూతన పెన్షన్ మంజూరయ్యేదని మంత్రి ఆర్కేరోజా అన్నారు.

2లో

జగన్ పోకడలతోనే

రాష్ట్రం నుంచి పరిశ్రమల పరార్

----- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి -----

విశాలాంధ్ర - గంగవరం : పలమనేరు మండలంలో మూడో రోజు కొనసాగిన ఇంటింటికి తెలుగుదేశం మాజీ మంత్రి అమర్ కు గ్రామ గ్రామాన ఘన స్వాగతం తెలియజేసిన గ్రామస్థులు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు లిజగన్ పోకడలతోనే రాష్ట్రం నుంచి పరిశ్రమల పరార్ పలమనేర్ మండలంలో మూడో రోజు కొనసాగిన ఇంటింటికి తెలుగుదేశం మాజీ మంత్రి అమర్ కు గ్రామ గ్రామాన ఘన స్వాగతం తెలియజేసిన గ్రామస్థులు. ఈ సందర్బంగా అయన మాట్లాడు తూ జగన్ వింత పోకడలతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోగా ఉన్న పరిశ్రమలు పరారయ్యాయని అయన పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని పెంగరగుంట పంచాయతీ పరిధిలోని తావడపల్లి, జంగాలపల్లి,కోతి గుట్ట, పెంగరగుంట,చిన్నకుంట, ముసలిమడుగు, బండ మీద ఇండ్లు, ఏటిగడ్డ ఇండ్లు, ఇందిరా నగర్ లలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పెంగరగుంట మరియు ముసలిమడుగు గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జగన్ అనాలోచిత నిర్ణయాలు మరియు వింత పోకడల వల్ల యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా నుంచి అమరరాజ కంపెనీ తెలంగాణకు తరలి వెళ్ళి అక్కడ పెట్టుబడులు పెడుతుండడాన్ని ఆయన గుర్తు చేశారు.

మౌలిక సదుపాయాలకే ప్రాధాన్యత : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరం దినదినాభివృద్ధి చెందు తుంటె నగర ప్రజలు సంతోషిస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే, టీటీడి ఛైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో నాలుగు ప్రాంతాల్లో పూర్తి చేసిన అభివృద్ధి పనులను, సుందరీకరణ పనులను గురువారం టీటీడీ ఛైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి నగరం మరింత అభివృద్ది సాదించాలనే తపనతో ప్రజా ప్రతినిధులుగా తామంతా అధికారుల సహకారంతో పని చేస్తున్నామన్నారు. గడిచిన రెండు సంవత్సరాల ముందు తిరుపతి ఎలా వునింది, నేడు ఎలా వుందో అందరూ పరిశీలించాలన్నారు. ఇరుకు రోడ్లతో నగరంలో తిరగాలన్నా, నగరానికి బయటకు వెల్లాలన్నా అనేక ట్రాఫిక్ ఇక్కట్లతో సతమతమయ్యే వాళ్ళామని గుర్తు చేస్తూ నేడు అంతర్గత రోడ్లు గాని, ప్రధాన రహదారులు గాని, మాస్టర్ ప్లాన్ రోడ్లు గాని, ఫ్రీ లెప్టులు గాని, అండర్ బ్రిడ్జిలు గాని, ఫ్లై ఓవర్ గాని చూస్తే నగరం ఎంతగా అభివృద్ది చెందిందో అర్థమవుతుందన్నారు. భవిషత్తులో మరింత అభివృద్దికి కృషి చేస్తామని భూమన స్పష్టం చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్దికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి సహకారంతో, నగరపాలక సంస్థ కౌన్సిల్ సభ్యులు, ముఖ్యంగా డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ చొరవతో అందరూ సమిష్టిగా నగరాభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పించేలా తమ కౌన్సిల్ కృషి చేస్తుందని మేయర్ శిరీష అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ గురువారం నారాయణపురం ప్రారంభం వద్ద 40 లక్షలతో నిర్మించిన ఐలాండ్ సుందరీకరణ పనులను, 33 లక్షలతో రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ కూడలి వద్ద నిర్మించిన సూర్య నమస్కారముల ప్రతిమలను, సుందరీకరణ పనులను, శ్రీనిధి రెసిడెన్సీ వద్ద 63.45 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డులు, మురికి కాలువలను అదేవిధంగా 40 లక్షలతో శ్రీనగర్ కాలనీ వద్ద నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రారభత్సవ వార్డుల కార్పొరేటర్లు తమ్ముడు గణేష్, ఈశ్వరీ, సునీత, అనీష్ రాయల్, బోకం అనీల్, ఇతర కార్పొరేటర్లు ఆరణి సంధ్య, ఆధం రాధాకృష్ణ రెడ్డి, ఎస్.ఈ మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిఈలు విజయ కుమార్ రెడ్డి, మహేష్, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పాలగిరి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్.పి.టి.సి వెంకటమునిరెడ్డి, చంద్ర, అనీల్, పడమటి కుమార్, తిమ్మారెడ్డి, తాళ్ళూరి ప్రసాద్, దేవదానం, జయచంద్రారెడ్డి, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

మాటపై నిలబడే నాయకుడు మన జగనన్న

(మొదటి పేజీ తరువాయి) అలా పెన్షన్ ఇవ్వాలన్నా జన్మభూమి కమిటీల సిఫారసు కావాలన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పెన్షన్ అందిస్తున్నామన్నారు. ఎన్నికలు రావడంతో చంద్రబాబు నాయుడు హామీలు గుప్పించడానికి వస్తున్నారని ఆయన హామీలన్నీ నీటిపై రాతలే అని ఆమె ఎద్దేవా చేశారు ఎన్నికలప్పుడు లెక్కలేనన్ని హామీలు ఇచ్చేసి ఎన్నికలు అయ్యాక బోర్డు తిప్పేయడం ఆయనకు అలవాటే అన్నారు. 2014 ఎన్నికల్లో ఇలాగే ఆయన రాష్ట్రప్రజలను ఏమార్చారన్నారు పంటలను అమెరికాలో అమ్మడానికి ఎయిర్ పోర్ట్ కట్టిస్తానని కుప్పంలో చంద్రబాబు హామీ ఇవ్వడం చూస్తుంటే ఈ ఎన్నికల్లో అబద్దాలు ఏస్థాయిలో చెప్పదలచుకున్నారో అర్థమౌతోందన్నారు.ఇన్నేళ్లు కుప్పం నుంచి గెలిచి ముఖ్యమంత్రిగా ఉండి ఆ ప్రాంతానికి నీళ్లు ఇవ్వలేని వ్యక్తి, మున్సిపాలిటీగా మార్చలేని వ్యక్తి, డివిజన్ తెప్పించలేని వ్యక్తి ఏర్పోర్టు తెప్పిస్తాననడం హాస్యాస్పదం అన్నారు నియోజకవర్గ పరిధిలో తిరుపతి జిల్లాకు మాత్రమే 2,74,894 పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రూ.81.93కోట్లు పెన్షన్ అందిస్తున్నామన్నారు. గతంలో ఇచ్చేదానికన్నా రెండింతలు ఇస్తున్నామన్నారు ఒక్క పుత్తూరు మున్సిపాలిటీకి మాత్రమే 5,932 మందికి (పెన్షన్, వీడో పెన్షన్, ఒంటరి మహిళ, వీవర్స్, ఫిషరీస్, డిఎంహెచ్ఓ, డప్పు కళాకారులు, అభయహస్తం పెన్షన్. ద్వారా రూపాయి.01 కోట్ల 79లక్షల 41 వేల 5 వందల రూపాయలను అందిస్తున్నారనిఈ కార్యక్రమంలో తిరుపతి పిడి స్పెషల్ ఆఫీసర్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు స్టేట్ డైరెక్టర్లు , కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్‌ల కోసం రూ.83,556 కోట్లు

(మొదటి పేజీ తరువాయి) విద్యా కానుక, రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, పేదలందరికీ ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమ లు చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడంలో భాగంగా నాడు - నేడు క్రింద బడులను అభివృద్ధి చేసుకున్నామని, ఇంగ్లీష్ మీడియం విద్యా భోధన, 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో ఉన్న ట్యాబ్ ల పంపిణీ, విదేశీ విద్యా దీవెన అందిస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఫ్యామిలీ ఫిజిషియన్ పద్ధతి ప్రవేశపెట్టడం, వై. యస్. ఆర్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నా రుజిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ వృద్ధాప్య పింఛన్ క్రింద ప్రతి సంవత్సరం పెంచుతూ ఈ సంవత్సరం రూ.3 వేలు అందించడం జరుగుతున్నదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో పెన్షన్ కానుకకు ఒక గొప్ప స్థానం ఉందన్నారు. ఈ ఆర్థిక సహాయం వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులు, వితంతువు లకు, కళాకారులు మొదలగు వారికి వారి వైద్య అవసరాలకు, రోజువారీ అవసరాలకు ఉపయోగపడతాయన్నారు. సచివా లయాల ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ లు మంజూరు చేసి వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. మండల స్థాయిలో పండుగ వాతావ రణంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహి ంచడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందుతుందని తెలిపారు .చిత్తూరు ఎంపి రెడ్డెప్ప మాట్లాడుతూ దేశంలో పేదల గురించి ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు చెందిన ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకు ంటు న్నారన్నారు. మహిళల పేరు పైన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు ,నగర మేయర్ అముద, ఏపీ ఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బి.సురేష్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ జోనల్ చైర్ పర్సన్ శైలజా రెడ్డి, జెడ్పీ సిఈఓ ప్రభాకర రెడ్డి, డి ఆర్డి ఎ, మెప్మా పిడి లు తులసి, రాధమ్మ, నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు చంద్ర శేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ టిటిడి బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, సహాయ కమిషన్ గోవర్ధన్, కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

పరిశ్రమల పరార్

(మొదటి పేజీ తరువాయి)భావితరాల భవిష్యత్తు బాగుపడాలన్నా, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా చంద్రబాబును వచ్చే ఎన్నికలలో గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలా ఉండగా వి.కోట మండలం తోటకనుమ గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకులు లితిన్ మరియు వారి అనుచరులు మాజీ మంత్రి సమక్షంలో జనసేన పార్టీలో చేరగా వారికి ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పసుపులేటి దిలీప్ పార్టీ కండువాలను వేసి సాధారణంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికలలో అమర్నాథ్ రెడ్డి విజయానికి తామంతా కష్టపడి పని చేసి గెలిపే లక్ష్యంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. మరోవైపు ముసలమడుగు గ్రామంలో పలువురు వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి మాజీమంత్రి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్,సర్పంచ్ నక్షత్రయ్య, భువనేశ్వరమ్మ.. రామచంద్ర నాయకులు మల్లీశ్వర రెడ్డి, జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, హరిబాబు ,గిరి, బాబు నాయుడు, వెంకటముని రెడ్డి మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు శివకుమారి, జనసేన మండల అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు... జగన్ వింత పోకడలతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోగా ఉన్న పరిశ్రమలు పరారయ్యాయని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మండలంలోని పెంగరగుంట పంచాయతీ పరిధిలోని తావడపల్లి, జంగాలపల్లి,కోతి గుట్ట, పెంగరగుంట, చిన్నకుంట, ముసలిమడుగు, బండ మీద ఇండ్లు, ఏటిగడ్డ ఇండ్లు, ఇందిరా నగర్ లలో ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన పర్యటించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు లు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్,సర్పంచ్ నక్షత్రయ్య, భువనేశ్వరమ్మ.. రామచంద్ర నాయకులు మల్లీశ్వర రెడ్డి, జగదీష్ నాయుడు, రామ్మూర్తి నాయుడు, హరిబాబు ,గిరి, బాబు నాయుడు, వెంకటముని రెడ్డి మరియు మహిళా విభాగం అధ్య క్షురాలు శివకుమారి, జనసేన మండల అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గత నెలలో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం పాఠశాల కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె పవార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది తమ పాఠశాల విద్యార్థులు సుమారు 36 మంది రెండవ లెవెల్ కి అర్హత సాధించారన్నారు. 5 నుంచి 9వ తరగతి విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో పాల్గొన్నారని... వీరిలో 18 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని ఆయన తెలిపారు. ఇలాంటి జాతీయ స్థాయి విజ్ఞానశాస్త్రం పరీక్షలు వ్రాయడం వలన ఆ సబ్జెక్ట్ పై పట్టు సాధించవచ్చన్నారు. భవిష్యత్తులో విజ్ఞానశాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించ డానికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మహర్షి మహేష్ యోగి యూనివర్సిటీతో ఆదిశంకర ఎంఓయూ ఒప్పందం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో ఉన్న ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన 2650 మంది విద్యార్థులు, 250 మంది భోధన భోధనేతర సిబ్బంది హైదరాబాద్ లోని కన్హా శాంతి వనం లో జరుగు తున్న 10000 ఫర్ వరల్డ్ పీస్ లో భాగంగా హాజరై ట్రాన్సెండెంటల్ మెడిటేషన్ లోని అత్యున్నత క్రియ అయిన యోగిక్ ఫ్లైయింగ్ ను డిసెంబర్ 29, 2023 నుంచి జనవరి 12 వరకు ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆదిశంకర గ్రూప్ చైర్మన్ డాక్టర్ వంకి పెంచలయ్య, మహర్షి మహేష్ యోగి యూనివర్సిటీకి చెందిన డాక్టర్ రాజా లూయిస్, బ్రియన్ జె లేవీనా పదేళ్లకు మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ కుదుర్చుకున్నారు.దీనిలో భాగంగా ఆదిశంకరలో సైబర్ సెక్యూరిటీ లేబరేటరీని, పర్మనెంట్ పండాల్ ను మహారాజ్ విద్యార్థులకు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిశంకర గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఏ. మోహన్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎం. రాజయ్య, ప్రిన్సిపల్ ధనుంజయ్, ప్రొఫెసర్ జె. సురేష్, ప్రొఫెసర్ వేణు మాధవ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర చైర్ పర్సన్ ను కలిసిన ప్రింట్ మీడియా ప్రతినిధులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో ఉన్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మను ప్రింట్ మీడియా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు దేవసేనమ్మ తెలిపారు. కొత్తగా అసోసియేషన్ ఏర్పాటు చేశామని ప్రతినిధులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం దేవసేనమ్మకు ప్రింట్ మీడియా ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షులు షేక్. జమాలుల్లా, ప్రధాన కార్యదర్శి ఉడతా శరత్ యాదవ్, ఉపా ధ్యక్షులు పర్చూరు బాలకృష్ణ, కోశాధికారి శశిధర్, కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మడి అనిల్ కుమార్ (నాని) కార్యవర్గ సభ్యులు మంగళపూరు శ్రీనివాసులు, చిట్టేటి వెంకట నిరంజన్, లక్ష్మణ్, కృపానిధి తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విడతల వారీగా పింఛన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ అన్నారు. గూడూరు రెండోపట్టణ పరిధిలోని వీరారెడ్డిపల్లి ప్రాంతంలో ఉన్న జీఎస్ఆర్ఎం పురపాలక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వరప్రసాద్ రావు మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నేత సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. చంద్రబాబు హయాంలో పింఛన్లు పెంచలేదని, అభివృద్ధి పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలుచేశారన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎంను చేయాలని, అందరూ సహకరించాలని కోరారు. చెప్పిన ప్రకారం పింఛన్ ను మూడు వేల రూపాయలకు పెంచారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, వైకాపా పట్టణ అధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, నాయకులు కోడూరు మీరారెడ్డి, రాఘవరెడ్డి, సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ గా సురేష్ రెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వైసీపీ సోషల్ మీడియా కమిటీని నియమించారు. ఈ కమిటీలో గూడూరు నియో జకవర్గం నుండి సురేష్ రెడ్డి మైలంకి అమెరికా సోషల్ మీడియా కో కన్వీనర్ భాద్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి చరవాణిలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. తనను నమ్మి భాద్యత అప్పగించిన జగన్ అన్నకి, సజ్జల భార్గవ అన్నకి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు. ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అమెరికా వ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలను, సానుభూతిపరులను గుర్తించి పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే రెట్టింపు ఉత్సాహంతో మరింత భాద్యతగా సహచరులతో కలిసి పనిచేస్తామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దగ్గరకి తీసుకె ళ్తానని చెప్పారు. తనకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన పందుగాయల రత్నాకరకి, చల్లా మధుసూదన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమం అభిమతం - అభివృద్ధిబాధ్యత : తుడా చైర్మన్

విశాలాంధ్ర - పాకాల : ప్రజా సంక్షేమమే అభిమతం, అభివృద్ధి బాధ్యతగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని తుడా చైర్మన్ చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దామల చెరువు గ్రామపంచాయతీలో మూడో రోజు మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. బజారి వీధి ,మౌలాలిపేట, మ్యాంగో నగర్, ఆజాద్ నగర్ లలో ఇంటింటికి వెళ్లి దామల చెరువులో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ బుక్ లెట్లను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వం ప్రజా సంక్షేమమే అభిమతంగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ పేద, బలహీన వర్గాల అభివృద్ధికి దోహదం చేస్తున్నదని వివరించారు .పేద విద్యార్థుల ఉన్నత చదువులకు విద్యా పథకాల ద్వారా బంగారు బాట వేశారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల పెన్షన్ ను 3వేల రూపాయలకు పెంచి వారికి ఎంతో మేలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు నిరవధికంగా కొనసాగేలా జగనన్నకు మరో అవకాశం ఇవ్వాలని తెలిపారు. జగనన్న పాలనను ఆదర్శంగా తీసుకొని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిత్యం నియోజకవర్గ ప్రజల కోసమే పరితపించే వారని కరోనా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఇంట్లో కంటే ప్రజలు నడుమే ఎక్కువగా గడిపారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో తాను ప్రజాసేవ చేస్తానని రాబోయే ఎన్నికలలో తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్, ఎంపీపీ లోకనాథం, వైస్ ఎంపీపీ నాగూర్ బి రహీం, సర్పంచ్ సునీత ,వైకాపా కన్వీనర్ నరేష్ రెడ్డి నాయకులు విక్రం రెడ్డి ,ముబ్బు నేని రఘుపతి ,వినాయక, అల్తాఫ్ హరి ప్రసాద్ రెడ్డి మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీచే చౌడేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చౌడేపల్లి : జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు పట్టణంలోని వారపు సంతలో మొబైల్ ఫోన్లు అధికంగా దొంగలించబడుతున్నాయని బస్టాండ్ నందు మందు బాబులు ఆగడాలకు సతమ తమవుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా నిఘా ఏర్పాటు చేసి వారపు సంతలో దొంగలించ బడకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు అదేవిధంగా బస్టాండులో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను ఏర్పాటు చేస్తామన్నారు అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

కందూరులో ఆశ డే సమావేశం

విశాలాంధ్ర - సోమల : కందూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆశా డే సమావేశం నిర్వయించారు. ఈ సమావేశం లో వైద్యాధికారి విజయలక్ష్మి కుష్టి వ్యాధి గురించి వివరించారు. ఈ వ్యాధి మైకో బ్యాక్టీరియం లెప్రి అనే సూక్ష్మక్రిమి ద్వారా కుష్టు వ్యాధి సంక్రమిస్తుంది. శరీరంపై తెల్లని, రాగి రంగులో స్పర్శలేని మచ్చలు ఉంటే దానిని వ్యాధి లక్షణంగా చెప్పవచ్చు. ఐదు కన్నా తక్కువ మచ్చలు ఉంటే పాసీ బెసలరి లెప్రసీ అని, ఐదు కన్నా ఎక్కువ మచ్చలు ఉంటే దానిని మల్టీ బెసలరి లెప్రసీ అని చెప్పవచ్చు. ఈ వ్యాధి బారిన పడిన వారి చర్మంపై తెల్లని రాగి రంగులో మచ్చలు ఏర్పడుతాయి అని వివరించారు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రుల యందు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నారు అని అన్నారు. ప్రస్తుతం డిసెంబర్ 27వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు లెప్రసీ సర్వే జరుగుతుందని లెప్రసీ కేసులను గుర్తించాలని తెలియజేశారు. అలాగే క్షయ వ్యాధి గురించి, శ్వాస కోస వ్యాధుల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యమ్ హెచ్ ఓ కుమార్, పి హెచ్ ఎం రహీమా, సూపర్వైజర్ ప్రమీలమ్మ, ఎల్ హెచ్ పి లు శేషకుమార్,భావన,ఏఎన్యమ్లుజయమ్మ,భూదేవి,హిమబిందు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు ఉండ కూడదు

జిల్లా అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బిడ్డకు జన్మనిచ్చిన శిశు మరణించ కూడదు ఏ శిశువు మరణించడానికి జన్మించకూడదు, ఆరోగ్యశాఖ లక్ష్యాన్ని నిజం చేయాలంటే వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ప్రజారోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తిరుపతి జిల్లా ట్రాస్క్ ఫోర్స్ కమిటీ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని గాజుల పెళ్లూరు ఆలత్తూరు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వెల్నెస్ సెంటర్స్ ను ఆకస్మాత్తుగా టాస్క్ ఫోర్స్ జిల్లా అధికారులు పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లా అధికారులు వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ పరిధిలో జరుగుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలు మాతా శిశు సేవలు, రక్తహీనతకు గురవుతున్న కారణాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు విలేజ్ క్లినిక్ పరిధిలో జరిగిన గర్భవతుల నమోదు నుండి ప్రసవం వరకు సేవలను వైద్య సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి పలు రికార్డులు క్షుణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు, జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో గర్భిణీలతో ప్రత్యక్షంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐరన్ మాత్రలు కాల్షియం ఇవ్వవలసిన ప్రతి మాసం ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి పరీక్షలు చేయించాలని కోరారు, గర్భవతులు కు సూచనలు ఇస్తూ సరైన టైంలో ఆహారం తీసుకోవాలన్నారు, పోషక పదార్థాలు రజక శాఖలో తీసుకోవాలన్నారు రక్త వృద్ధి కోసం ఆకుకూరలు అధికంగా సేవించాలని గర్భవతులకు సూచనలు ఇచ్చారు. శిశు మరణాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా గణాంక నాగేంద్ర కుమార్, ప్రకాష్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి దివాకర్, సిహెచ్ఓ డిఎస్ వెంకటేశ్వర్లు, ఏఎస్ఎంలు ఎం ఎల్ హెచ్ పి లు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

మైనారిటీ నేతలతో ఎంఎల్సీ ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర - రామకుప్పం : మైనారిటీ నాయకులతో చిత్తూరు జిల్లా సమన్వయకర్త ఎంఎల్సీ భరత్ గురువారం సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాన్య ప్రజల ను దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలో ని అర్హులైన మైనారిటీ లకు ఇంటి పట్టాలు మంజూరు చేయడం తో పాటు జగనన్న కాలనీ ల ద్వారా పక్కా ఇళ్లు నిర్మాణంలో ప్రత్యేక చొరవ తీసుకున్నామని వృద్ధాప్య పెన్షన్లు మూడు వేల రూపాయల వరకు పెంచడం అదేవిధంగా మైనారిటీ లు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి వచ్చినవి చాలా వరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు రానున్న శాసనసభ ఎన్నికల్లో అందరూ కలిసి కట్టుగా పని చేసి భరత్ ను కుప్పం ఎంఎల్యే గా గెలిపించుకునే బాధ్యత మనమందరం తీసుకుని అందుకు అనుగుణంగా పని చేస్తామని హామీ ఇచ్చారు అదేవిధంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు భరత్ ను ఎంఎల్యే గా గెలిపించుకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరత్ ను మంత్రి పదవి లో చోటు కల్పించి కుప్పం నియోజకవర్గానికి మరింత అభివృద్ధి అభివృద్ధి కి అన్ని విధాలా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తారని చెప్పిన విషయం తెలిసిందే కాగా రానున్న శాసనసభ ఎన్నికల్లో భరత్ ను భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మనమందరం తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుబ్రహ్మణ్యం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, సర్పంచులు సికిందర్, సైఫుల్లా సాబ్, తజమ్ముల్ పాషా, ఏజాజ్, అబ్దుల్లా, మరియు మండల పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న మైనారిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు వినూత్న నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతూ మున్సిపల్, అంగన్వాడి ,సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సమస్యలను పరిష్కరించకుండా మొద్దు నిద్ర పోతున్నట్టు నటిస్తు కార్మిక, ఉద్యోగ వర్గాన్ని దగా చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా మున్సిపల్ కార్మికులు పడుకొని నిరసన తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఇది మంచి పద్ధతి కాదని రాష్ట్రవ్యాప్తంగా కరోనా వైరస్ ప్రబలతున్న సందర్భంలో ఐదు కోట్ల మంది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ అనారోగ్య భారీ పడకుండా సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు ఏఐటీయూసీ నాయకులు దాసరి చంద్ర ,మని, గోపీనాథ్ ,రమాదేవి ,రఘు ,పాల్గొని మద్దతు తెలిపారు మున్సిపల్ ఇంజనీర్ విభాగం వర్కర్స్ యూనియన్ నాయకులు శరవణ, జయప్రకాష్ ,వెంకటేష్ ,లక్ష్మి మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు వాసు ,జయశంకర్, సురేష్, వినాయక ,సుగుణ, ఈశ్వర్, రమణి, చిత్ర, సుబ్రహ్మణ్యం ,సుభాషిని ,సామెల్, శోభన్ బాబు, సుకన్య, వినాయక, వినోద్ కుమార్ ,భాగ్యలక్ష్మి, పరదేశి, ప్రవీణ్ ,కస్తూరి తదితరులు పాల్గొన్నారు .

జగనన్న ఆరోగ్య సురక్ష 2.0

విశాలాంధ్ర - చౌడేపల్లి: ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల్లో వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పథకం కూడా ఒకటి. సీఎం జగన్ తండ్రి వైఎస్సార్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని పలు మార్పులు చేసి విజయవంతంగా అమలు చేస్తున్న నేపథ్యంలో దీన్ని మరింతగా లబ్దిదారుల్లోకి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఆరోగ్య శ్రీ పథకంపై ఇంటింటి ప్రచారం చేపటాలని వైసీపీ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. డిసెంబర్ 1నుండి ఏఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య శ్రీ పథకం పై అవగాహన కల్పించాలని ఆరోగ్యశ్రీ సిఇఓ డాక్టర్ వెంకటేశ్వర్ ఇవాళ ఆదేశించారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు జనవరి 1నుండి జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి ఎఎన్ ఎంలు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యశ్రీ బ్రోచర్లను అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమం చౌడేపల్లి మండలం నందు 5 జనవరి 2024 నుండి 17 మే 2024 జరుగునని, సంబందిత సచివాలయాలలో ఆయా తేదిలలో కార్యక్రమాలు జరుగుతాయని ,కావున రాష్ట్ర,జిల్లా,మండల చైర్మన్లుండైరెక్టర్లు,అందరు ఉపాధ్యక్షులు,మండల పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు,కో-ఆప్షన్ సభ్యులు,సర్పంచులు,అందరు మండల స్థాయి అధికారులు, అందరు ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది,అందరు వాలంటీర్లు ,వార్డు మెంబర్లు,కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలనిచౌడేపల్లిమండలపరిషత్అభివృద్ది అధికారి సుధాకర్ తెలియజేశారు.

వేరే పార్టీలోకి వలసలు వెళ్లడం చాలా బాధాకరం

- శివ ప్రకాష్ రాజ్

విశాలాంధ్ర - పాలసముద్ర : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నుంచి వేరే పార్టీలోకి వలసలు వెళ్లడం చాలా బాధాకరంగా ఉందని వైయస్సార్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు ఆయన గురువారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ అధికారంలో లేకపోయినప్పుడు కూడా పార్టీ కార్యకర్తల సమస్యలను తీరుస్తూ వారికి అండగా ఉంటూ వారిని పార్టీని కాపాడుకుంటూ వచ్చామని అలాంటిది ఇప్పుడు పార్టీ అధికారంలో ఉండి జగనన్న ఇన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం అందిస్తున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నప్పటికీ పార్టీపై కొందరు కార్యకర్తలు మనస్థాపం చెంది ఇతర పార్టీలోకి వెళ్లడం నా మనసు తీవ్రంగా కలిసి వేస్తుందని అన్నారు ఇకనైనా ఇది ఎక్కడ సమన్వయ లోపం జరిగిందో తెలుసుకొని డిప్యూటీ నారాయణస్వామి చొరవ తీసుకొని ఇకనైనా పార్టీ కార్యకర్తలను కాపాడుకొని రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మన ఎమ్మెల్యే నారాయణస్వామిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు

నేడు మామిడి రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర -సదుం : సదుం మండల రైతులకు మరియు అందరు ప్రజాప్రతినిధులు కు, మిత్రులకు,తెలియచేయునది ఏమనగా రేపు అనగా 05.01.2024 నాడు మన సదుం మండలంలో గల మామిడి రైతులు అందరికి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో లో మామిడి లో పూత మరియు పిందె దశలో చెప్పటావలసిన యాజమాన్య పద్ధతులపై శిక్షణ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సు కు జిల్లా ఉద్యాన అధికారి శ్రీ మధుసూదనరెడ్డి మరియు ఉద్యాన శాస్రవేత డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి విచేయుచున్నారు కావున రైతులు అందరు ఈ సదస్సుకు విచ్చేసి వారి సలహాలు, సూచనలు తీసుకోవలసిందిగా మా మనవి స్థలం సదుం ఎంపీడీవో మీటింగ్ హాలులో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతోషి కుమారి ఉద్యాన అధికారిని చౌడేపల్లి విచ్చేయుచున్నారు.

నేడు మామిడి రైతులకు ఉద్యాన వన శాఖ శిక్షణ సదస్సు

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని మామిడి రైతులు కు సోమల వెలుగు కార్యాలయం లో 05.01.2024.వతేది మధ్యాహ్నం 2.గం.లకు మండల ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి పంట లో ని పూత, పిందే దశల్లో చేపట్ట వలసిన సశ్య రక్షణ పై జిల్లా ఉద్యాన శాఖ అధికారి డా.మధుసూదన్ రెడ్డి, శాస్త్ర వేత్త డా.శ్రీరాములు ప్రసంగిస్తారని మండల ఉద్యాన శాఖ అధికారి సంతోషి కుమారి తెలిపారు. మండలంలో మామిడి రైతులు ఈ సదస్సులో పాల్గొని విలువైన సమాచారాన్ని స్వీకరించాలని కోరారు.

గాలి కుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర - గుడిపాల : వైరస్ వ్యాప్తి చెందకుండా చూసుకోవాలి ,మండల స్థాయిలో టీకాలు వేసే కార్యక్రమం విజయ వంతం చేయాలి. పశువుల లో వచ్చే గాలి కుంటు వ్యాధి వ్యాప్తి చెంద కుండా వేసే టీకా మండల స్థాయిలో వేయడం జరుగుతుంది,అందరూ తమ తమ పశువులకు ఈ వ్యాక్సిన్ వేయించాలి .కేంద్ర ప్రభుత్వ సహా యంతో వేసే 32 వ విడత గాలి కుంటు వ్యాధి టీకా కార్యక్రమాన్ని గుడిపాల మండలంలో తుమ్మల వారిపల్లి,తుమ్మలవారిపల్లి హరిజ నవాడ,గుడిపాల హరిజన వాడ,లొ వ్యాక్సిన్ ను ప్రారంభించారు. ఎట్టి పరిస్థితుల లోనూ పశువులకు ఎటువంటి వ్యాధులు రాకుండా చూసు కోవాలని అదేవిధంగా మార్చి ఏప్రిల్ నెలలో వచ్చి తీవ్రం అయ్యే గాలికుంటు వ్యాధి వల్ల ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని అటు వంటి ప్రమాదం రాకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ఇవ్వడం జరుగు తుందని ఈ ఏడాది కూడా అదే విధంగా రావడంజరిగిందన్నారు. అందరూ పాడి రైతులు అవకాశాన్ని ఉపయోగించుకోవా లని గుడిపాల లైవ్స్టాక్ అదికారి డి.హషీమ్ అన్నారు.

చారాల లో వై.యస్.ఆర్ ఆసరా కార్యక్రమం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని చారాల గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నేడు వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా విచ్చేసిన జడ్పిటీసి దామోదర్ రాజు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా గత ఏడాది ఎన్నికలు ఏప్రిల్ 11, 2019 నాటికి వివిధ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల కు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో నేరుగా డ్వాక్రా మహిళలకు అందిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'వైఎస్సార్ ఆసరా' పథకానికి శ్రీకారం చుట్టారు. డ్వాక్రా సంఘాలకు ఉన్న బ్యాంకు రుణాలను నేరుగా వారికే చెల్లిస్తూ వైఎస్సార్ ఆసరా పథకం తీసుకొచ్చారు. అంతేకాదు త్వరలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించాలన ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,71,302 లక్షల డ్వాక్రా సంఘాలకు చెందిన 87,74,674 లక్షల మహిళలకు ఆసరా పథకంలో ఆర్థిక సహాయం అందనుంది.ఎన్నికల నాటికి ఉన్న రుణాలను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తామని హామీ ఇచ్చామని.ఇప్పుడు నిలబెట్టుకున్నారని,మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహిళలకు పీఅండ్జీ, హెచ్యూఎల్ లాంటి మల్టీనే షనల్ కంపెనీల ద్వారా చేయూత అందిస్తామన్నారు. పసిపిల్లల నుంచి అవ్వల వరకు సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం అమలు చేస్తుందని నడింపల్లి దామోదర్ రాజు అన్నారు.ఈ కార్యక్ర మానికి స్థానిక సర్పంచ్ విజయకుమారి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి ,సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి,వెలుగు ఏ.పి.యం.సర్వత్తమ రెడ్డి,శెట్టిపేట సర్పంచ్ ఓబుల్ రెడ్డి,వై.కా.పా యస్సి సెల్ అధ్యక్షులు వరదన గోవిందయ్య ,వై.కా.పా నాయకులు రవికుమార్ ,పెద్దన్న,సంఘమిత్రలు సుబ్బలక్ష్మి,రమేష్ ,వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి వెంట భారీగా కార్ల ర్యాలీ

విశాలాంధ్ర - పాకాల : గురువారం పాకాల మండల వైకాపా నాయకులు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో కలసి భారీగా కార్ల ర్యాలీ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాకాల మండలం దామల చెరువులో గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడానికి రావడంతో నేంద్రగుంట వద్ద వైకాపా నాయకులు ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వందకార్లతో ఆయనతో కలిసి పాకాల, ఊట్లవారిపల్లి మీదుగా దామలచెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడు తూ యువకులు రాజకీయాల్లో రాణించాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు సమన్వయకర్తగా అవకాశం కల్పించాడన్నారు. ఆయన అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వహిస్తానని ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల అభిమానం చూర గొంటా టానని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర నాయుడుపేట రూరల్: నాయుడుపేట శ్రీ చైతన్య పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఒలంపియాడ్ లెవెల్ 1 లో 221 మంది విజయం సాధించి సత్తా చాటారని పాఠశాల డీన్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి రవీంద్ర మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు విద్యతోపాటు అన్ని పోటీ పరీక్షలలో విజయం సాధించేలా కృషి చేస్తున్నామని తెలుపుతూ గెలుపొందిన విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆశమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ జరిగినయిలు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ థామస్ ఆదేశాలతో కార్వేటినగరం పంచాయతీ బూతు నెంబర్ 91 రాజ బంధువుల వీధిలో గురువారం 91వ బుక్ కన్వీనర్ చేజర్ల గురువర్మ 87 వ బూత్ కన్వీన సంధాని డేటా అనాలసిస్ట్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ హామీలుగా ఇస్తున్న పథకాలు 18 ఏళ్లు నిన్నిన స్త్రీకి ఆడబిడ్డ నీది కింద నెలకు 1500, పిల్లలు చదువుతుంటే వారందరికీ మహాశక్తి ఒక్కొక్కరికి 15000, దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో యానాది కాలనీకి రోడ్డు మంజూరు

విశాలాంధ్ర - పెద్దపంజాణి : పలమనేరు ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ చొరవతో మండలంలోని కోగిలేరు యానాది కాలనీకి సీసీ రోడ్డు మంజూరైనట్లు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్, గ్రామస్తులు కోగిలేరు మెయిన్ రోడ్డు నుండి యానాది కాలనీకి రోడ్డు మంజూరు చేయాలని విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే జీజీఎంపీ నిధులతో సీసీ రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ మేరకు కోగిలేరు మెయిన్ రోడ్డు నుండి యానాది కాలనీ వరకు 415 మీటర్లు రూ.30లక్షలు జీజీఎంపీ నిధులు మంజూరు చేశారు ఈ మేరకు గురువారం జేసీబీ తో సీసీ రోడ్డు నిర్మాణానికి మట్టి పనులు చేపట్టారు త్వరలోనే సీసీ రోడ్డు పూర్తి చేయనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా యానాది కాలనీకి రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యే వెంకటేగౌడకు స్థానిక సర్పంచ్ నాయకులు గ్రామస్తులు యానాదులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ రెడ్డి వెంకటరెడ్డి సుబ్రమణ్యం కిట్టన్న వాలంటీర్లు లోకేష్ లోకేశ్వరి పాల్గొన్నారు.

జయహో బీసీ సదస్సుకు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విజయవాడ - మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో నిర్వహింస్తున్న జయహో బీసి కార్యక్రమానికిమాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి ఆ పార్టీ బీసీ నాయకులు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కందల బాలకృష్ణ యాదవ్, పార్లమెంట్ బీసీ సెల్ సభ్యులు తీగల సురేష్ బాబు, కోకొల్లు మధు యాదవ్, కోటేశ్వర ప్రసాద్, రాష్ట్ర గౌడ సాధికార సమితి సభ్యులు ధనంజయ గౌడ్, చిట్టమూరు మండలం అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య,వాకాడు మండలం అధ్యక్షులు శివాల ప్రతాప్, చిల్లకూరు మండలం అధ్యక్షులు మేకల కుమార్, మేకల శేఖర్, శ్రీకాంత్,బల్లి రాజేంద్ర, జమీందార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీతి, నిజాయితీ, నిబద్ధతకు

పట్టం కట్టండి

చంద్రగిరి అభివృద్ధి కోసం ఒక్క అవకాశం ఇవ్వండి
- టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: నీతి, నిజాయితీ, నిబద్ధత గల తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి అభివృద్ధికి పట్టం కట్టాలని టీడీపీ మహిళా నేత పులివర్తి సుధారెడ్డి వ్యాఖ్యానించారు. ఆయనతోనే అవినీతి రహిత పాలన సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. లి'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ "కార్యక్రమంలో భాగంగా ఆమె చంద్రగిరి మండలం, నరసింగాపురంలో రెండవ రోజు పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుకపడిన చంద్రగిరిని గాడిలో పెట్టాలంటే ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని "పులివర్తి నాని"కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఓటమి భయంతో దొడ్డి దారిలో అందలం ఎక్కాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 50వేలకు పైగా బోగస్, దొంగ ఓట్లు నమోదయ్యాయని 6నెలలుగా పోరాటం చేస్తున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నర ఏళ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు ఎన్నికల సమయంలో జాబ్ మేళా పేరుతో మరో సారి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఇంత మంది నిరుద్యోగులు ఈ నాలుగున్నర ఏళ్లలో ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ హామీ ఇన్ని సంవత్సరాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ హయాంలో ఏర్పాటైన స్వయం సహాయక ఉపాధి కేంద్రాన్ని సందర్శించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాషా, లంకెళ్ళ లలిత, సక్కూరి ధనంజయ రెడ్డి, సుబ్బమ్మ, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, స్థానికులు,మహిళలు, పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై స్పందించని పంచాయతీ అధికారులు

: తులసి రాజన్

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట మేజర్ పంచాయతీలో, 40 వేల నుండి 50 వేల జనాభా కలిగివున్న ఉన్న ఈ పంచాయతీలో నీటి సమస్యను. పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని దళిత హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు తులసి రాజన్ తెలిపారు. నీటి సమస్యపై తులసిరాజన్ గురువారం రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శికి వినతి పత్రం అందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వలన రోజు రోజుకి రేణిగుంట మేజర్ పంచాయతీలో నీటి సమస్య చాలా అధికంగా ఉందని అన్నారు. అదేవిధంగా రేణిగుంట చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలలో తమకు అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే కరెంటు మీటర్లకు అను మతులు, ఎన్ఓసిలు ఇస్తున్నారన్నారు. కొంతమందికి వ్యతిరేకించి వాళ్లను నానా ఇబ్బందులకు గురిచేయడం అన్నది సబబు కాదని అన్నారు. రేణిగుంట పంచాయతీలో ఇది ఆనవాయితీగా మారిపోయిందని, ఈ సమస్యలపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో, ఈ విషయమై దళిత హక్కుల పోరాట సమితి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు చేస్తామన్నారు. త్వరలో పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - తిరుపతి: మున్సిపల్ కార్మికుల సమ్మె రెండవ రోజు సమ్మెలో భాగంగా ఏఐటియుసి తిరుపతి జిల్లా నాయకులు పాల్గొని కార్మికుల పక్షాన మేము ఉన్నాం అంటూ కార్మికుల డిమాండ్స్ సాధించేంతవరకు సెమి నిర్మించింది వారు మాట్లాడారు కూడా మున్సిపల్ కార్మికులకు మద్దతును తెలియజేశారు ఈ కార్యక్రమ ంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు సర్దార్ శివ, వైయస్ మనీ, మరియు మున్సిపల్ కార్మిక నాయకులు కల్లూరు జాన్ నరేష్ బాలాజీ జన శ్రీను వేణు మాధవి లత మానస నాగార్జున శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: -పులిచెర్ల మండలం దిగుపోకల వారిపల్లె, మంగళంపేట, కల్లూరు , దేవళంపేట లో వైయస్సార్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు హేమ సుందర్ రెడ్డి,సర్పంచులు పోకల ఉమాదేవి గంగయ్య, వాసుదేవ రెడ్డి, ఎస్. ఏ షూకూర్, ఉషారాణి నరసింహులు, ఎంపీటీసీ పోకల చంద్ర, రెడ్డి అహ్మద్, ఎ ఏం సి ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాషా,వైసీపీ నాయకులు రాయల్ మోహన్, దామోదర్ రెడ్డి, అయ్యా వెంకటరెడ్డప్ప, శ్రీనివాసులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మునిరాజా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో హోరెత్తిన అఖండ శోభాయాత్ర

సంక్రాంతి తర్వాత అఖండ పారాయణం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దక్షిణ కైలాసం..సద్యోముక్తి క్షేత్రం శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక ధామంలో అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు స్థానిక జానపద, భజన బృందాలకు అవకాశం కల్పించాలని కోరుతూ కళాకారులు కదం తొక్కారు. జానపద వృత్తి కళాకారుల సంఘం, అన్నమయ్య కళాక్షేత్రం(తిరుపతి) ఆధ్వర్యంలో తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి వందలాదిగా విచ్చేసిన జానపద వృత్తి కళాకారులు స్వర్ణముఖినది తీరం నుంచి ముక్కంటి పాదాల చెంతకు గురువారం శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం త్రినేత్ర అతిథి గృహం వద్ద బహిరంగ సభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర స్వామి మాట్లాడుతూ... హిందూ ధర్మాన్ని, సనాతన సమ ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద, భజన బృంద కళాకారులు క్షేత్రస్థాయిలో చాటి చెబుతున్నారని తెలిపారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో సుమారు రెండు లక్షలకు పైగా జానపద, భజన బృందాలున్నాయన్నారు. అయితే టీటీడీ తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కళాకారులకు తగిన ప్రాధాన్యత, గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. పల్లెల్లో ప్రాచీన కళలు అంతరిచిపోయే ప్రమాదం కూడా ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ ఆలయాల్లో నిత్య అఖండ పారాయణం జరుగుతోందని... రూ.100 కోట్లకు పైగా వార్షికాదాయం పొందుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ పారాయణం జరగకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ స్పందించి ప్రాచీన సాంస్కృతిక కళలకు తిరిగి జీవం పోసేందుకు, హిందూ ధర్మాన్ని కాపాడేందుకు సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

సంక్రాంతి అనంతరం అఖండ శివనామస్మరణలు

ఈ ఏడాది సంక్రాంతి పర్వదినం అనంతరం శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానిక జానపద, భజన కళాకారులకు అఖండ శివనామ స్మరణ పారాయణం చేసేందుకు అవకాశం కల్పిస్తామని ఆ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద చాయ మఠాధిపతి శ్రీపతి స్వామి, కాశీనాయన ఆశ్రమం పీఠాధిపతి ఆంజనేయులు స్వామి, జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి, తిరుపతి జిల్లా కన్వీనర్ సంక్రాంతి వెంకటయ్య, కార్యదర్శి గెడి.వేణు, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి రవికుమార్, రాజేంద్ర నాయుడు, వెంకటరమణ, నాగరాజు, శంకర స్వామి, వెంకయ్య, విక్రమ్, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

బోధనా సమస్యల పరిష్కారానికి
చర్యాత్మక పరిశోధనకు ఉపయోగం

- డైట్ ప్రిన్సిపాల్ శేఖర్

విశాలాంధ్ర - కార్వేటినగరం :ఉపాధ్యాయులు తమ పాఠశాల పరిధిలో, తరగతి గదిలో ఎదు ర్కొంటున్న బోధనా సమస్యల పరిష్కారానికి చర్యాత్మక పరిశోధన చక్కగా ఉపయోగ పడు తుందని, ఈ పరిశోధన ఫలితాల ఆధారంగా బోధనను మెరుగుప రుచుకుని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి, కార్వేటినగరం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి శేఖర్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో ఆసక్తి కలిగి, నమోదు చేసుకున్న ఉపాధ్యాయులకు కార్వేటినగరం డైట్ కళాశాలలో చర్యాత్మక పరిశోధనపై జరుగుతున్న మూడు రోజుల కార్యశాల లో ఆయన చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి సి విజయేంద్రరావు గారితో కలిసి పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో తరగతి గదిబోధన, విద్యార్థుల హాజరు, డిజిటల్ వనరుల వినియోగం మొదలైన వాటిలో ఉపాధ్యాయులు పలు సమస్యలను ఎదుర్కొంటారని వాటి పరిష్కారానికి చర్యాత్మక పరిశోధనను వినియోగించి, తాము సాధించిన ఫలితాలను నివేదిక తయారు చేయడం ద్వారా తమ అనుభవాలను భవిష్యత్తులో తాము ఇతర ఉపాధ్యాయులు వినియోగించుకోవచ్చని సూచించారు. చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు గారు మాట్లాడుతూ ఈ కార్యశాల ద్వారా ఉపాధ్యాయులు తమ నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో వినియోగం చాలని,మండల స్థాయిలో ఇతర ఉపాధ్యాయులతో పంచుకోవాలని సూచించారు. డైట్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ విద్యా సంవత్సరంలో చర్యాత్మక పరిశోధన కార్యక్రమాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో డైట్ కార్వేటినగరం ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమ నిర్వహణకు నిరంతరం దిశానిర్దేశం చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శేఖర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తాము నిర్వహించిన చర్యాత్మక పరిశోధన, వాటి ఫలితాలు, తమ అనుభవాల గురించి సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల విద్యాశాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, డైట్ కళాశాల అధ్యాపకులు, చిత్తూరు జిల్లా పరిధి లోని పాఠశాలలో పనిచేసే 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి హుండీ ఆదాయం 2,29,569 రూపాయలు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఉట్ల వారి పల్లి ఆనందగిరి పై వెలసి ఉన్న వల్లీ సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయంలో హుండీ ద్వారా రెండు లక్షల 29,569 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి తెలిపారు. గురువారం ఆలయ చైర్మన్ పట్టాభిరెడ్డి, ఈవో యువ రాణి సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. గత ఏడాది అక్టోబర్ 10వ తేదీ నుండి నేటి వరకు హుండీ లో గల డబ్బులు లెక్కించగా 2,29,569 రూపాయలు ఉన్నట్లు పట్టాభి రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 50 అడుగుల సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ తర్వాత భక్తుల తాకిడి బాగా పెరిగిందని ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవదాయ శాఖ తనిఖీ దారుడు ఫణి రామ్ శర్మ, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్మోహన్రెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం: అవ్వ, తాతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్రెడ్డి అని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండల పరిధిలోని సీడీ కండ్రిగ గ్రామంలో సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ నందిని ఆధ్వర్యంలో పెంచిన పింఛన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సామాజిక పింఛను సొమ్ము పెంపు విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. దేశంలోని మరే రాష్ట్రంలోను లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో నెలవారీ పింఛయ మొత్తాన్ని రూ.3వేలకు పెంచి అందజేస్తున్నామన్నారు. అవ్వతాతలకు, వికలాంగులకు పింఛను పెంపుతో సంక్రాంతి వేడుకలు ముందే వచ్చినట్లుందని చెప్పారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగనన్నను మరో సారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీడైరెక్టర్ ఆకుల గోపీ, మాజీ సర్పంచ్లు గోవింధస్వామి, కుప్పారెడ్డి, నాయకులు లోకనాధనాయుడు. ధనాజ్,రంగయ్య.రాజారాం, మురళి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపుతో వృద్ధులు ,వికలాంగులు, వితంతువులు
జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర పుంగనూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నారాయణ అధ్యక్షతన పెన్షన్ల పెంపు మరియు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి పీకేయం అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్ వైసీపీ మండల అధ్యక్షులు కొత్తపల్లిచెంగారెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ఆర్టీసీ మద్దూర్ యూనియన్ నాయకులు జయరాం రెడ్డి పాల్గొని మండలంలో మంజూరై వచ్చిన 90 నూతన పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు చేయని విధంగా మా ప్రభుత్వం వృద్ధులు వితంతువులు వికలాంగులకు వారి ఇండ్ల వద్దే ప్రతి నెల ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరఫున పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతున్నది అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీగా ఇచ్చిన 3000 పెన్షన్ను నేటితో పూర్తి కావడం జరిగిందని అందులో భాగంగా ప్రతి ఒక్కరికి మూడు వేల రూపాయలు పెన్షన్ ఈ నెల నుండి ఇవ్వడం జరుగుతున్నది అన్నారు పేదల సంక్షేమమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని అవ్వ తాతల జీవితాల్లో వెలుగులు నింపడం కోసమే పెన్షన్లు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు ప్రతి కార్యక్రమాన్ని పేద బడుగు బలహీన వర్గాలకు అంకితం చేస్తూ ఇందులో జీవితాల్లో వెలుగు నింపిన మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు గతంలో పెన్షన్ తీసుకోవాలంటే రోజుల కొద్ది కార్యాలయాలు ఎదుట వేచి ఉండేవారు అలా కాకుండా నేరుగా వారి ఇంటి వద్ద ఇవ్వడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు అదే రీతిలో గతంలో టీడీపీ ప్రభుత్వం వారి జన్మభూమి కమి టీల ద్వారా పెన్షన్ ఇవ్వాలంటే సెలెక్ట్ చేసే వారిని అలా కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా పెన్షన్ అందిస్తున్నామన్నారు గతంలో మండలంలో 2000 పెన్షన్ ఇస్తుంటే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మండలంలో 8360 పెన్షన్లు ఇస్తున్నామన్నారు ప్రజల పక్షాన పని చేసే ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు నియోజవర్గ పరిధిలో అన్ని విధాలుగా అభివృద్ధి సంక్షేమము అందిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డికి మనమంతా అండగా నిలబడి 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ కొమ్మిరి రమణ ప్రభాకర్ నాయక్ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బహుదూరపు శ్రీవారి భక్తుడు శక్తిదాసన్ శ్రీవారి దర్శనార్థం
సైకిల్ పై తిరుపతికి యాత్ర

విశాలాంధ్ర - చంద్రగిరి: బహుదూరపు శ్రీవారి భక్తుడు శక్తిదాసన్ తన తిరుమల యాత్ర ముగించుకుని గురువారం సొంతూరుకు తిరుగు పయనమయ్యారు. తమిళనాడు, కోయంబత్తూరు జిల్లా, కినత్తుకడవు, సింగరామ్ పాళ్యంకు చెందిన శక్తిదాసన్ (61) మంగళవారం తిరుమల శ్రీవారి దర్శనార్థం సైకిల్ పై వచ్చారు. ముందుగా తిరుచానూరులోని శ్రీపద్మావతీ అమ్మవారిని దర్శించుకుని రాత్రి అక్కడే బస చేశారు. బుధవారం వేకువఝామున తిరుమలకు కాలినడకన బయలుదేరి వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని తిరిగి రాత్రికి తిరుచానూరు చేరుకున్నారు. మరోమారు అమ్మవారిని దర్శించుకున్న ఆయన గురువారం తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో చంద్రగిరి బైపాస్ రోడ్డులోని నాగాలమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా ఏటా సైకిల్ పై దాదాపు నాలుగు వందల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి స్వామి వారిని దర్శించుకుని తిరిగి వెళుతున్నట్లు తెలిపారు. ఆరు పదుల వయస్సులో ప్రయాణం కష్టం కదా అని ప్రశ్నిస్తే కలియుగ వైకుంఠవాసుడు శ్రీవెంకటేశ్వరస్వామి పట్ల తనకున్న భక్తి ఆ కష్టాన్ని దూరం చేస్తున్నట్లు తెలిపారు.

పెంచిన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ప్రజా పరిషత్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో గురువారం ముఖ్య అధితిగా రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వృద్ధాప్య పింఛన్లు పెంచి ఇవ్వాలని ఆదేశాల్ని అమలు చేసారు. పెంచిన పింఛన్ల మొత్తాన్ని రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికిప్రజానాయకులు,అధికారులు పాల్గొన్నారు.

మొన్న తెరిచారు... నిన్న మూసేశారు
ఆలయ అధికారుల వింత తీరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అధికారుల తీరు రోజు రోజుకూ వింతగా మారుతోంది. ఏ పని ఎందుకు చేస్తారో ఎవరికీ అర్థం కావడం లేదు. ఆలయ ఆవరణలోని పగడమాను వద్ద గతంలో ప్రత్యేక క్యూ లైన్ ఉండేది. ప్రత్యేక రాహు-కేతు పూజలు చేయించుకునే భక్తులు, అభిషేకానికి వెళ్లే వారు, ప్రముఖులు వెళ్ళేవారు. అయితే ఎందుకో అధికారులు ఆ గేటును మూసేశారు. తిరిగి మూడు రోజుల క్రితం క్యూ ఏర్పాటు చేశారు. ఏ ఆలోచన వచ్చిందో కానీ మళ్ళీ బుధవారం మూసి వేశారు. దీనిపై ఆలయ సిబ్బంది కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక క్యూ ఏర్పాటు చేయాలని ఎవరు సలహా ఇచ్చారో తెలియడం లేదని... ఎందుకు మూసివేసారో కూడా తెలియడం లేదని వారు అంటున్నారు.

స్టెప్స్ సంస్థ వారిచే దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని గజేంద్ర నగర్ నందు గల పట్టణ ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో స్టెప్స్ సంస్థ వారిచే దీర్ఘకాలిక వ్యాధులపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. దీర్ఘకాలిక వ్యాధులైన హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ వ్యాధులపై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ జబ్బుల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ ఉపాయాలు, గురించి తెలియజేశారు. 2017 ఎయిడ్స్ నియంత్రణ, నివారణ చట్టం ప్రకారం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వారి కుటుంబ సభ్యులకు చట్టం కల్పించిన హక్కులను గురించి ప్రాజెక్టు మేనేజర్ రమేష్ వివరించారు. డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ లక్షణాలు కనబడిన వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నట్లయితే తదనంతరం మందులు సకాలంలో వాడడం, దూరలవాట్లకు దూరంగా ఉండడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వారి జీవితకాల పరిమితిని పెంచుకునే అవకాశాలు కలవని తెలిపారు. వ్యాధిగ్రస్తుల పట్ల వారి కుటుంబం పట్ల ఎటువంటి వివక్ష చూపకుండా వారిపట్ల సానుభూతితో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం జోబు, ఎల్టి అశోక్, ముని పావని, సునీత, ధనలక్ష్మి, సంస్థ సిబ్బంది గాయత్రి, సురేష్, సునీత, నందగోపాల్ పాల్గొన్నారు.

ఆశా కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి నగరం బైరాగి పట్టెడ గంధమనేని శివయ్య భవన్ లో ఈ నెల 7వ తేదీ ఆదివారం నిర్వహించనున్న ఆశా కార్మికుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కోరారు. శ్రీకాళహస్తి పట్టణం భాస్కరపేటలో గురువారం ఆశా కార్మికుల జిల్లా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య మాట్లాడుతూ... ఆశా కార్మికుల సమస్యలపై చర్చించి రానున్న కాలంలో చేపట్టవలసిన కర్తవ్యాలను ఈ సదస్సులో చర్చించి నిర్ణయించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా ఆశా కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని... మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని... ఉద్యోగ భద్రత కల్పించాలని... మెడికల్ ఉద్యోగులకు వర్తించే అన్ని రకాల సౌకర్యాలను ఆశా కార్మికులకు కల్పించాలని... జీతంలో సగభాగం పెన్షన్ గా ఇవ్వాలని... రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు ఇవ్వాలని... గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10లక్షలు చేయాలని... డీఎంహెచ్ వో సంతకంతో ఆశా కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని... నాణ్యమైన యూనిఫామ్ ను పంపిణీ చేయాలని... సంక్షేమ పథకాలు అందరికీ వర్తింపజేయాలని... అర్హత కలిగిన ఆశాలకు ప్రమోషన్లు ఇవ్వాలని... రికార్డ్స్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని... ఆశాలకు కూడా పనివేళలు నిర్ణయించాలనే వంటి సమస్యలపై చర్చిస్తామన్నారు. ఈ సదస్సుకు ఆశా కార్మికులు తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ శివకుమార్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వైఎస్ మణి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి మోహన్ రెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ప్రేమ, సుమతి, మమత, రాణి, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలి

ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి మహేష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ఆధ్వర్యంలో పుత్తూరు ఈ సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనంఇవ్వాలి,, మున్సిపల్ కార్మికుల ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఇప్పటివరకు ఇస్తున్న 6000 రూపాయలు హెల్త్ అలవెన్సోతో పాటు కనీస వేతనం 20 వేల రూపాయలు ఇవ్వాలి, మున్సిపల్ కార్మికులలో ఒకరు చనిపోతే అదే ఉద్యోగాన్ని అదే కుటుంబాల ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దిగిచ్చే వరకు మున్సిపల్ సమ్మె కొనసాగుతుందని కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలకు మేటర్నరీ లీవ్ ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ కార్మికులకు రాజకీయ వేధింపులు మానుకోవాలని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యల పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో , అంకయ్య, యాకోబ్, విజయ్ కుమార్, ప్రభాకర్, గోవింద్స్వామి, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ వర్కర్స్ గణేష్, కోమలి, జయంతి, మునయ్య,ఏఐటీయూసీనాయకులురమేష్,సెల్వ రాజ్ఆచారి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పెన్షన్లు మూడు వేలకు పెంపు

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ప్రతి నెలా ఒకటో తేదీన వాలంటీర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి అందిస్తున్న వృద్ధాప్య పెన్షన్లు ఈ నెల మూడు వేల రూపాయలు ప్రజా ప్రతినిధులు, అధికారులు పంపిణీ చేయనున్నారు ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ నేడు శుక్రవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సర్కిల్ వద్ద వృద్ధులకు మూడు వేల రూపాయలు పెన్షన్ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మా సమస్యలపై మీరైనా సీఎం గారికి చెప్పండి సారు..

ఎమ్మెల్యే ఆదిమూలంకు అంగన్వాడీ కార్యకర్తల వినతి

విశాలాంధ్ర- సత్యవేడు: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచి తమకు న్యాయం చేయాలని కోరుతూ 24 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని,మీరైనా మా సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయండి అని అంగన్వాడి కార్యకర్తలు ఎమ్మెల్యే ఆదిమూలంకు వినతిపత్రం అందించారు.గురువారం సత్యవేడులో స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో నిర్వహించిన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆదిమూలం కార్యక్రమం ముగించుకుని తిరిగి వెళుతుండగా కార్యాలయ ఆవరణలో అంగ న్వాడి కార్యకర్తలు పలువురు సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కారును ఆపి వినతిపత్రం అందించారు.అంగన్వాడీ కార్యకర్తలను చూసిన ఎమ్మెల్యే ఆదిమూలం వెం టనే కారు దిగి వారు వద్దకు వెళ్లి వినతి పత్రాన్ని తీసుకున్నారు. ఇప్పటికే అంగన్వాడి సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ఆర్థిక వెసులుబాటు అనుసరించి అంగన్వాడి సమస్యలు తప్పకుండా పరిష్కారం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సురుటపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి తదితరులు ఉన్నారు.

నీరు గారుస్తున్న పసు సంచార వైద్య సేవలు

విశాలాంధ్ర - గుడిపాల : కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పశు సంచారక వైద్య శిబిరాలను (1962) కాల్ సెంర్టు గత నెలగా వైద్య సేవలో నీరు గారుస్తున్న సంచార వైద్య సేవలు, విషయంలో భాగంగా ఈ రోజు రైతు బాబు నాయుడు గత 20 రోజులగా 1962 కాల్ చేస్తున్నా స్పందించకుండా పశు సంచార వైద్య సేవలు వైద్య అధికారులను రైతు సిబ్బంది ప్రశ్నించగా మాకు డాక్టర్ల కొరత ఉంది మేము సేవలు సకాలంలో మేము అందించలేము అని సెలవిచ్చుకున్న సిబ్బంది. ఈ విధంగా స్పందించే ఈ వైద్య సేవలపై రైతులు ఏవిధంగా వైద్య సేవలు పొందాలి కోరుకుంటాను రైతులు, ఈ విషయంపై పై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా రైతుల కోరుకుంటున్నారు.

రాణిమహల్కు మహర్దశ తీసుకొస్తాం

-డీఈవోలు విజయేంద్రరావు, డాక్టర్ శేఖర్

విశాలాంధ్ర - కార్వేటినగరం: సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టిన రాణిమహల్కు మహర్దశ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డీఈవోలు విజయేంద్రరావు(చిత్తూరు) డాక్టర్ శేఖర్(తిరుపతి) అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కళత్తూరు నారాయణస్వామి చొరవతో, కమిషనర్ ఆదేశాల మేరకు రాణీమహల ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవోలు మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం కార్వేటినగరం సంస్థానాధీశులు కోట్లు వెచ్చించి నిర్మాణం చేపట్టిన చారిత్రక కట్టడం శిథిలావస్థకు చేరుకోవడంతో గుర్తించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి రాణీమహల్కు పునర్జీవం పోయాలని పురావస్తుశాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. దీంతో స్పందించిన కమీషనర్ రాణిమహల్ యొక్క స్థితి గతులను పరిశీలించి వాటి వివరాలను సేకరించాలని ఆదేశించారన్నారు. అలాగే రాఖీ మహల్ను పాఠశాలగా వినియోగించుకోవడంతో ప్రభుత్వ మరింత శ్రద్ధ తీసుకుని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందన్నారు. త్వరలో పురావస్తు శాఖ అదికారులు చొరవ తీసుకుని రాణీ మహల్కు మర్మత్తులు చేసి బారిత్రక కట్టడాని పునర్జీవం పోసి చూపరులను ఆకట్టుకునే విధంగా నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. డీఈవోల వెంట ఎంపీపీ లతబాలాజీ,స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ,ఎంఈవోలు విజయకుమార్, మనోజ్ కుమార్, ఆర్కేఎస్సార్ ఉన్నత ఉపాధ్యాయులు పాఠశాల హెచ్ఎ ఎం కోటేశ్వర్రావు. మాదవరెడ్డి, ఉమాశంకర్,విశ్రాంతి హెచ్

టిడిపిలో చేరిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - పుంగనూరు:-తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్ చల్లా రామచంద్రారెడ్డి గురువారం రోజున మండలంలోని వనములదిన్నె పంచాయతీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గారెంటీ పేరుతో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఆయనకు గ్రామాల్లో అడుగడుగున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన నేతలు కార్యకర్తలు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలకడం జరిగింది అడుగడుగున ప్రజాభిమానం వెదజల్లుతూ ఆయనతో ప్రజలు మమేకమౌతూ మీ వెంట మేము నడుస్తామని ప్రజలంతా చల్లా రామచంద్రారెడ్డికి జేజేలు పలకడం జరిగింది కుమ్మరి గుంట గ్రామంలో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు బస్నేపల్లి గ్రామంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగింది వారందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు కప్పడం జరిగింది 2024 ఎన్నికల్లో పార్టీ విజయం కోసం మీరంతా కలిసి మెలిసి ఏకధాటిపైన నిలబడి పనిచేయాలని కోరడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి తన యుడు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఇరువురు కలిసి వారి కంపెనీ అయినా పి ఎల్ ఆర్ కంపెనీ పేరుతో ఎన్నో కాంట్రాక్టులు చేసి అభివృద్ధి చేసుకున్నారు తప్ప నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క అభివృద్ధి చేయలేదన్నారు ముఖ్యంగా యూత్ కు ఒక పరిశ్రమ తెచ్చిన పాపాన పోలేదని యూత్ ఓట్లతో గెలిచిన వారు యూత్ ను వేరే ప్రాంతాలుకు వలస వాదులుగా పంపడం జరిగిందన్నారు వైసిపి ప్రభుత్వం వచ్చినట్టుంది దుర్మార్గం దౌర్జన్యం దోచుకోవడం తప్ప ఏ ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజా ఆస్తులకు సంబంధించిన వనరునంత దోచుకోవడం తప్ప ప్రజల తరఫున పనిచేసిన దాఖలాలు లేవన్నారు రాష్ట్రంలో ప్రజలు ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయో తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీల ప్రభుత్వాన్ని ఓట్లు వేసి గెలిపించుకోవాలని ఎదురు చూస్తున్నాం ́న్నారు రాబోయే 2024 ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడును గెలిపించుకుని మరల రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలంతా ఎదురు చూడడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షులు పాలడుగు రెడ్డప్ప నాయుడు నాయకులు శంకర్ రాష్ట్ర బీసీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ రాయల్ రాజంపేట తెలుగుతా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు నాయకులు సివిరెడ్డి పోలీసు గిరి ఐటీడీపీ కుమార్ మోహన్ రెడ్డి పెద్ద మోహన్ నాయుడు చిన్న మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థి, విద్యార్థినుల ప్రభంజనం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక జయరామారావు వీధిలోని శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులలో 279 మంది విద్యార్థి, విద్యార్థినులు ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఎగ్జామ్నేషన్లో పాల్గొని ప్రభంజనం సృష్టించారు. ఇటిఎస్ఓలో 44 మంది, ఎస్టిఎస్ఓలో 70 మంది, జిటిఎస్ఓలో 53 మంది, ఎటిఎస్ఓలో 12 మంది, ఎంటిఎస్ఓలో 100 మంది అర్హత సాధించారని తెలిపారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థినులను పాఠశాల ఎజిఎం జి.సురేష్ అభినందించారు. ఏ విద్యా సంస్థ కూడా 279 మంది అర్హత సాధించలేదని, తమ పాఠశాల విద్యార్థులు ఈ ఘనత సాధించడం ఆనందంగా ఉందని విద్యార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ సి.సుధాకర్, అకడమిక్ డీన్ వెంకటేశులు, ఎఓ శివ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.

చెరువునీళ్లలో దిగి అంగన్వాడీలు నిరసన

విశాలాంధ్ర కార్వేటినగరం : కార్వే తగరం ఎంపీడీవో కార్యాలయం ఆవం ́ణంలో 24 రోజులుగా కొనసాగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం పద్మ సరస్సు గ్రామం చెరువులోని నీళ్లలో దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యదర్శి మమత, ఎఐటియుసి కార్యదర్శి రాధమ్మ లు మాట్లాడుతూ జీతభత్యాలు లేకుండా ప్రభుత్వాన్ని సమ్మె నిండా మునిగి పోయామని అంటూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుయేట్ అమలు చేయాలని, ఎనీ వర్కర్లను మీ వర్కర్లుగా గుర్తించాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ గోవిందయ్య, ఏపీటీఎఫ్ 1983 జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ లో మద్దత్తు తెలిపారు. మూడు మండలాల నుంచి అంగన్వాడీలు కార్యకర్తలు హెల్పర్లు నాయకులు రాణిమ్మ, ఉమా,మల్లెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి 50కుటుంబాలు చేరిక

---- ఇద్దరు వలంటీర్లు కూడా ----

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో 23వ వార్డుకు చెందిన సుమారు 50కుటుంబాల వారు గురువారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరితో పాటు ఇదే వార్డుకు చెందిన సుబ్రహ్మణ్యం, పద్మావతి అనే ఇద్దరు వలంటీర్లు కూడా తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనాన్ని కూడా వదలుకుని వలంటీర్లు తెలుగుదేశంలో చేరడం చర్చనీయాంశంగా మారింది. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి సమక్షంలో వీరందరూ తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 'మీ ఆశీర్వాదం కోసం ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని కొండమిట్టలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు వీరికి గజమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వలంటీర్లు సుబ్రహ్మణ్యం, పద్మావతి, 150మంది వైసీపీకి చెందిన వారు టీడీపిలోకి చేరారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ 23వ వార్డు అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గ ప్రసాద్, యూనిట్ ఇన్చార్జి వినయ్, బూత్ ఇంచార్జ్ వజ్రం కిషోర్, వార్డు సభ్యులు బాలాజి, కె..దండపాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని... బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

అవినీతి లేని భారత నిర్మాణం కోసం

యువత కంకణబద్ధులు కావాలి

- సీసీఆర్ ప్రతినిధి గుత్తి త్యాగరాజు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ సీసీఆర్ ఆధ్వర్యంలో అవినీతి రహిత భారతదేశం అను అంశం పై వ్యాసరచన పోటీలను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలనందు గురువారం ప్రిన్సిపాల్ పద్మావతి నిర్వహించారు.ఈ వ్యాసరచన పోటీలలో 19 విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీసీఆర్ జెఎస్ గుత్తి త్యాగరాజు విద్యార్థులతో మాట్లాడుతూ సాధారణ ప్రజలు సైతం నేడు సమాజం లో అవినీతి చేత ఎదుర్కొంటున్న సమస్యలు, పడుతున్న కష్టాలు, ప్రతి రోజు కూడా వార్త పత్రికలు, మీడియా లో వస్తున్న అవినీతి అధికారుల బాగోతాలు,ప్రభుత్వ కార్యాలయాల్లో కొందరు అధికారులు లంచం కోసం పేద ప్రజలను సైతం నానా రకాలుగా పెట్టె ఇబ్బందులు తొలగిపోవాలని ,అవినీతి లేని భారత దేశం చూడాలని ప్రతి ఒక్క విద్యార్థి కలలు కనాలని, భారత రత్న ఏపీజే అబ్దుల్ కలాం చెపినట్టు ఆ కలలు సాకారం చేసే దిశగా,లక్ష్యం వైపు ముందుకు సాగాలని,గ్రామ స్థాయినుండి,తరగతి గదుల మధ్య నుండే లక్ష్య సాధనకు సంకల్పం తీసుకోవాలి అని తెలిపారు.మనకెందుకు అనే ధోరణి వీడాలని,మన గ్రామాన్ని, మండలాన్ని,నియోజకవర్గంను,జిల్లా ను,రాష్ట్రము ,దేశమును అవినీతి లేని భారత దేశంగా నిలిపెందుకు నేటి యువత కంకణ బద్దులు కావాలని సూచించారు. సింగపూర్,జపాన్ లాంటి దేశాలను ఆదర్శంగా తీసుకుని,మనం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వాలు అవినీతి నిర్మూలన కోసం 14400 లాంటి టోల్ ఫ్రీ నెంబర్ లు,ఏసీబీ లాంటి సంస్థలు,వాటి ఫోన్ నెంబర్ లు, మెయిల్ ఐడి లు,వెబ్ సైట్ లాంటివి తెలియజేస్తున్నప్పటికి,ఎక్కువ శాతం ప్రజలు ఆ పని చేయలేక పోతున్నారు.అంటే ఈ సమాజన్ని అవినీతి పరులు ఎలా భయభ్రాంతులకు గురిచేస్తున్నారో గమనిం చాలి అన్నారు.అందువలన అవినీతిని తరిమి కొట్టేందుకు అడుగులు వేయాలని తెలిపారు.ప్రిన్సిపాల్ ని ఇటీవల వ్యాసరచన పోటీలకు అనుమతి కోరగా,అవకాశం ఇచ్చినందుకు ప్రిన్సిపాల్ పద్మావతి కు,కళాశాల సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు.వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులను గుత్తి త్యాగరాజు అభినందనలు తెలిపారు. మిగిలిన విద్యార్థులు కూడా అవినీతి అంతం-మన పంతం,లక్ష్యం వైపు అడుగులు వేసేందుకు సంసిద్ధం కావాలన్నారు.

ఎస్టీయు వజ్రోత్సవాలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తిరుపతి : (ఎస్టీయు) 75 వసంతాల వజ్రోత్సవ సంబరాల గోడపత్రికలు జిల్లా విద్యా శాఖాధికారి, తిరుపతి.డా.వి. శేఖర్ ఆవిష్కరణ చేసినట్లు రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు గురువారం తిరుపతి జిల్లా విద్యా శాఖాధికారి డా.వి. శేఖర్ నీ కలిసి ఎస్టియు వజ్రోత్సవ సంబరాలకు ఆహ్వానం పలికారు. 70 వసంతోత్సవాలు తిరుపతిలో వైభవంగా జరిగిందని తెలియజేశారు. 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 12,13 తేదీలలో కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో వజ్రోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్నా చౌక్ నుంచి 5000 మంది ఉపాధ్యాయులతో భారీ ఊరేగింపు ఉంటుందని తదుపరి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర ఉన్నతా ధి కారులు, హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖాధికారి శేఖర్ మాట్లాడుతూ వజ్రోత్సవ సంబరాలు కర్నూల్లో జరుపుకోవడం అత్యంత ఆనందదాయకమని, విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్య క్రమం లో తిరుపతి జిల్లా ఆర్థిక కార్యదర్శి ముని కృష్ణమ నాయుడు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.జగన్నాథం,తిరుపతి డివిజన్ కన్వీనర్ మిఠాయి వేణుగోపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకర్, దేవేంద్ర, మురళీ కృష్ణ,రమేష్ నాయక్,శివ,హరి బాబు,వాసు, రామాంజనేయులు, మనోహర్, గిరి,మధు సూధనరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ షర్మిలకు సాదర స్వాగతం

- పీసీసీ సభ్యులు కలికిరి నారాయణ స్వామి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిలను సాదరంగా పార్టీ లోకి ఆహ్వానిస్తున్నట్లు పీసీసీ సభ్యులు కలికిరి నారాయణ స్వామి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్ షర్మిల రాకతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్సాహం వస్తున్నదని,షర్మిలతో కలిసి పనిచేసి పార్టీ అభివృద్ధి చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు.ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలలో తెలంగాణ, కర్ణాటక లలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి అధికారంలోకి తెచ్చారని,తమిళనాడులో కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్న డీఎంకే అధికారంలో ఉందని ఇక ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.అధిష్టానం ఆదేశాలే తమకు శిరోధార్యమన్నారు.

టిడిపి నుండి వైకాపాలో చేరిక

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలం శంఖం పల్లి గ్రామం టిడిపి కి చెందిన అనేకమంది తుడా చైర్మన్ , చంద్రగిరి నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ చెవి రెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. మోహిత్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శంఖంపల్లి కి చెందిన మురళి, బాలాజీ ,రామారావు, వెంకటస్వామి, దొరస్వామి, కిషోర్, శారద తదితరులున్నారు. వైకాపా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మోహిత్ రెడ్డి నాయకత్వాన్ని మెచ్చి తాము పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తమను నమ్మి పార్టీలోకి వచ్చిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శంఖంపల్లి పార్టీ ఇంచార్జ్ లోకనాథరెడ్డి పంచాయతీ కన్వీనర్ అనిల్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ క్రీడాకారుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో పాల్గొని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ సంయుక్త రాష్ట్ర కార్యదర్శి కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలంలోని పెరుమాళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు క్రీడా వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఎంతో ప్రతిభగల క్రీడాకారులు ఉన్నారని సరైన ప్రోత్సాహం లేక వారి ప్రతిభ మరుగున పడిపోతుందన్నారు.గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికితీసేందుకే ముఖ్యమంత్రి జగనన్న ఆడుదాం ఆంధ్ర వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి క్రీడాకారుడు ఆడుదాం ఆంధ్ర ను సద్వినియోగం చేసుకొని మంచి ప్రతిభను

కనపరిచి గ్రామానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగి మోహన్,పిటిలు నాగ మల్లీశ్వరి,మునిశేఖర్,పంచాయితీ కార్యదర్శి మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ నిధికి మాజీ ఎమ్మెల్యే రూ.50 వేల విరాళం

జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా సహకరిస్తా:డాక్టర్ పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని గూడూరు మాజీ ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. అశోక్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ నిధికి సునీల్ కుమార్ తన సొంత నిధుల నుంచి 50 వేల రూపాయలను అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తన రాజకీయ అనుభవంలో అనేక మంది జర్నలిస్టులు జీతభత్యాలు లేకపోయినా గౌరవం కోసం వృత్తిని నమ్ముకుని వ్యక్తిగతంగా పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించానన్నారు. సందర్భం వచ్చినపుడు పలువురికి తన వంతుగా సహకారం అందిస్తున్నానన్నారు. గూడూరులో ప్రింట్ మీడియా అసోసియేషన్ ఆవిర్భవించి ఒక విశ్వసనీయత కలిగిన బృందంతో కార్యవర్గం ఏర్పడడం శుభపరిణామం అన్నారు. గూడూరు జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతుగా 50 వేల రూపాయలు అందించడం సంతోషంగా ఉందన్నారు. గూడూరు ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యే గా గెలుపొందితే జర్నలిస్టులకు చట్టబద్ధంగా ఇంటి నివేశ స్థలాలు కేటాయింపు, గృహ నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని సునీల్ హామీ ఇచ్చారు. గూడూరు ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ జమాలుల్లా, ఉడతా శరత్ యాదవ్, ఉపాధ్యక్షులు పర్చూరు బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శి తిరుమలశెట్టి భవానీ ప్రసాద్, సహాయ కార్యదర్శి యళ్లంరాజు తులసి రాజు, కోశాధికారి శశిధర్, సభ్యులు మంగళపూరు శ్రీనివాసులు, డబ్బు కృపానిధి, చిట్టెటి వెంకట నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 7 నుండి 13వ తేదీ వరకు శ్రీ ఆండాళ్ నీరాటోత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శ్రీ ఆండాళ్ నీరాటోత్సవాలు జనవరి 7 నుండి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా జనవరి 5న శుక్రవారం శ్రీ గోవిందరాజస్వామివారు రామచంద్రకట్టపైకి వేంచేపు చేస్తారు. ఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్వామివారు ముందుగా ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగనుంది. జనవరి 7 నుండి 13వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు ఊరేగింపుగా బయల్దేరి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయ మాడ వీధులు, చిన్నబజారు వీధి, శ్రీకోదండరామాలయం మాడ వీధుల గుండా రామచంద్ర కట్టపై గల నీరాడ మండపానికి చేరుకుంటారు. అక్కడ అమ్మవారికి అభిషేకం, ఆస్థానం చేపడతారు. ఆండాళ్ అమ్మవారు స్వామివారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు.

నేటితో ముగియనున్న అధ్యయనోత్సవాలు

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలు జనవరి 5వ తేదీ శుక్రవారం ముగియనున్నాయి. గత ఏడాది డిసెంబర్ 12న వైకుంఠ ఏకాదశికి 11 రోజుల ముందుగా ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా స్వామివారి ప్రాశస్త్యంపై 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీ వైష్ణవ జీయంగార్లు ప్రతి రోజు గోష్ఠిగానం ద్వారా స్వామివారికి నివేదిస్తున్నారు. ఈ 25 రోజుల్లో ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను శ్రీవైష్ణవులు స్వామి వారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో పారాయణం చేస్తున్నారు. అధ్యయనోత్సవాల్లో తొలి 11 రోజులను పగల్‌పత్తు అని, మిగిలిన 10 రోజులను రాపత్తు అని వ్యవహరిస్తారు. కాగా, 22వ రోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వ రోజున రామానుజ నూట్రందాది జరిగాయి.24వ రోజైన గురువారం శ్రీ వరాహస్వామివారి ఆలయంలో సాత్తుమొర నిర్వహించారు. 25వ రోజైన శుక్రవారం తణ్ణీరముదు ఉత్సవంతో ఈ అధ్యయనోత్సవాలు ముగుస్తాయి.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్ద జీయర్ స్వామి శ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయ స్థాయిలో జరిగిన ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షలలో శ్రీరాంనగర్‌లోని శ్రీచైతన్య విద్యార్థులు 277 మంది గెలుపొంది సెకండ్ లెవల్‌కి అర్హత సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ ఎ.రమాదేవి తెలిపారు. ఇంగ్లీషు, మ్యాథ్స్, జి.కె, సైన్స్, అర్థమెటిక్ విభాగాలలో ప్రతిభ కనబరచిన విద్యా ర్థులను ఎ.జి.ఎం సురేష్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ బాలాజీ, డీన్ సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జిలు కల్పన, భాను, జ్యోతి పాల్గొన్నారు.

24వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక దీక్షలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని వీఆర్ఎల భవనం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలు గురువారం 24వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గూడూరు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఏ. ఇంద్రావతి, ప్రభావతిలు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకూ పోరాడుతామన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో సెక్టార్ లీడర్స్ లక్ష్మి ముని కుమారి, పెంచలమ్మ, మంగమ్మ, సుబ్బమ్మ, హైమావతి, 179 కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

అవ్వతాతలకు ముందే వచ్చిన సంక్రాంతి.. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు:రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న వైయస్సార్ పెన్షన్ కానుక పథకంలో పెరిగిన పింఛన్ సొమ్ముతో అవ్వ తాతలకు సంతోషాల సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన, ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో పెరిగిన వైయస్సార్ పెన్షన్ కానుక నగదు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా జడ్పీటిసి విజయలక్ష్మి చంద్ర శేఖర్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం పెన్షన్ సొమ్మును పెంచిందన్నారు.ఈ నేపథ్యంలోనే 2750 రూపాయల నుంచి రూ.3000 పింఛన్ సొమ్ము పెంచడం జరిగిందన్నారు.ఇక ప్రతినెల మూడువేల రూపాయలు పెన్షన్ నగదు పంపిణీ కావడం వల్ల అవ్వ తాతల కళ్ళల్లో ఆనందభాష్పాలు వస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.ముఖ్యంగా అర్హులైన బలహీన వర్గాల అందరికీ సామాజిక భద్రత పెన్షన్ అందాలనేదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి మాత్రమే కొత్త పెన్షన్ మంజూరు కావడం వల్ల అర్హులను గుర్తించడంలో అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్నారు.అర్హత ఉండి ఎవరు కూడా వైయస్సార్ పెన్షన్ కానుక పథకానికి నోచుకోకుండా ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం 82 కొత్త పెన్షన్లు మంజూరైన సత్యవేడు ఒకటవ,నాల్గవ సచివాలయ పరిధిలో జీరో చూపడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీంతోపాటు అర్హులను గుర్తించడంలో సంబంధిత ఎంపీటీసీలు సర్పంచులు కూడా చొరవ చూపాలని అన్నారు.తాను ప్రభుత్వ కార్యక్రమాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించేటప్పుడు పెన్షన్ రావడం లేదంటూ పలువురు నుంచి వినతులు వస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ కానుక పథకంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ వరకు పెన్షన్ సొమ్మును పెంచుతూ పోయినట్టు గుర్తు చేశారు.తదనంతరం పలువురు నూతన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పెన్షన్ సొమ్ము అందించడం జరిగింది.ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు ఉషా,ఉపాధి హామీ ఏపీఓ కృష్ణయ్య,వైఎస్ఆర్ క్రాంతి పథం ఏపిఎం స్వర్ణలత,సత్యవేడు పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్,ఎంపీటీసీ బాలయ్య,వ్యవసాయ మండల సలహా సంగం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి, సర్పంచులు రవి రెడ్డి,రూబెన్,శేఖర్,వైఎస్ఆర్సిపి నాయకులు పరంధాం,శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీ బాబుయాదవ్,రమణ,సన్యాసయ్యా, కమల్,రాబర్ట్,పలని,కనక రాజ్, పలువురు పంచాయతీ సెక్రటరీలు, గ్రామ వాలంటీర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను పదికాలాల పాటు ఆదరిద్దాం : ఎమ్మెల్యే

గతంలో ఎప్పుడూ చూడని అభివృద్ధి తిరుపతిలో చేశాం : మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్

విశాలాంధ్ర -తిరుపతి : రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పలాలు అందిస్తున్న జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని పదికాలాల పాటు ఇలాగే కొనసాగించేందుకు సహకరించాలని టిటిడి ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ పరిధిలోని రాణీ పరాంతక దేవి మార్గంలో గురువారం సాయంత్రం నిర్వహించిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ వారోత్సవాల సభలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి, కార్పొరేటర్లు ఎస్.కే.బాబు, రాధారెడ్డి, అనిల్ కుమార్, ప్రవల్లిక రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచేది జగనన్న ఒక్కరేనన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ 3,000 రూపాయలకు పెంచుతామని చెప్పి, ఇచ్చిన మాట ప్రకారం ఇస్తున్న జగన్ మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాల కింద మూడు లక్షల 30 వేల కోట్ల రూపాయలు పేదలకు పంచిన గొప్ప వ్యక్తి జగన్ అన్నారు. ప్రపంచంలోనే ఏ ముఖ్య మంత్రి, దేశాధ్యక్షులు, ప్రధానమంత్రి కూడాచేయని విధంగా ప్రజల కు మంచి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దేనని అన్నారు. పెత్తం దార్లు, ధనికుల మీద పన్నుల కింద వేసి, పేదవాళ్ల పరం చేస్తున్న గొప్పవ్యక్తి జగన్ అన్నారు. తిరుపతిలో 26వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. తిరుపతి అభివృద్ధికే 1,700 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి చొరవ వల్లే ఓ వైపు సంక్షేమం, మరో వైపు తిరుపతి అభివృద్ధి సాధ్యమైందనీ అన్నారు. తిరుపతి అభివృద్ధి పై జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందనీ అన్నారు. జాతీయ మీడియానూ ఆకర్షించిన నగరం మన తిరుపతి అన్నారు. 3,600 వ్యాధులకు ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వం అన్నారు. టీటీడీలో ఏడున్నర వేల మంది ఉద్యోగస్తులకి ఇళ్ల పట్టాలు ఇప్పించడం జరిగింది. పారిశుధ్య కార్మికులకు జీతం 6 వేల రూపాయలు పెంచాం. కాంట్రాక్టు ఉద్యోగులకు ఏడాదికి మూడు శాతం చొప్పున జీతాలు పెంచడం జరిగిందనీ, లడ్డూ తయారు చేస్తున్న 600 మంది వైష్ణవ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి పదేసి వేల రూపాయల చొప్పున జీతం పెంచామని ఇదంతా జగన్మోహన్ రెడ్డి చొరవతో జరిగిందని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి లు మాట్లాడుతూ తిరుపతి నగరంలో మునుపెన్నడూ చూడని అభివృద్ధి ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. కౌన్సిల్ ఏర్పడిన తరు వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్లను వేసి సరి కొత్త తిరుపతిని తయారు చేశామని అన్నారు. రాష్ట్రానికీ, దేశానికే తిరుపతి ఓ ఆదర్శ నగరంగా రూపొందుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హిందూ దేవాలయాల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

శ్రీ రాధా మనోహర్ దాస్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఏటాగడ్డ పాలెం లో గల మారెమ్మ దేవాలయంలోకి గత నాలుగు రోజుల ముందటకొంతమంది ముస్లిం సోదరులు రాళ్ల కట్టెలు చెప్పులు విసిరి వేయడంతో పాటు అడ్డొచ్చిన హిందువులపై దాడి చేయడంతో ఇరువార్గాల మధ్య ఘర్షణ ఏర్పడడం జరిగింది పోలీసులు జోక్యం చేసుకొని ఆలయంలోకి చెప్పులు విసిరిన వారిపై కేసు నమోదు చేసి వదిలివేయడంతో ఈ విషయంపై పలు పత్రికల్లో వార్త కథనాలు రావడంతో హిందూ హైందవ మత పెద్దలు శ్రీ రాధా మనోహర్ దాస్ ఆలయాన్ని సందర్శించడానికి గాయపడిన హిందువును పరామర్శించడానికి రావడం జరిగింది దీనితో పట్టణ పరిధిలో ఉన్న హిందూ జాగరణ సమితి సభ్యులు ఆయనను ఘనంగా స్వాగతిస్తూ పట్టణంలో పురవీధుల గుండా ఆలయాన్ని సందర్శించడానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకొని ర్యాలీకి అనుమతి లేదంటూ అడ్డగించడం జరిగింది దీనితో హిందువులంతా మేము ఆలయాన్ని సందర్శిస్తే మీకు వచ్చే నష్టమేమని పోలీసుల అధికారులతో గొడవకు దిగడం జరిగింది ముస్లిం సోదరులు పట్టణ పరిధిలో వారి ర్యాలీలు చేయడానికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి అనుమతిస్తారు కానీ మా ర్యాలీలకు మాత్రం అనుమతి ఒప్పుకోవడం ఇది ప్రభుత్వ పెద్దల కుట్ర అని భావిస్తున్నామన్నారు హిందువులు చేతగాని వారిలాగా ప్రభుత్వ పెద్దలు మమ్ములను భావిస్తే మేము చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు మా ఆలయాలపై దాడులు నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం లాగా చేపట్టి అటువంటి వారి అంతు చూస్తామని హెచ్చరించారు రాబోయే 2024 ఎన్నికల్లో హిందువులు సత్తా ప్రభుత్వ పెద్దలకు చూపడం జరుగుతుందని హెచ్చరించారు ఎట్టకేలకు చివరి నిమిషం పట్టణంలోని ఒక ఆలయంలో పూజలు నిర్వహించి విను తిరగడం జరిగింది.

తీరప్రాంత గ్రామ ప్రజలకు

జిందాల్ యాజమాన్యం అంబులెన్స్

విశాలాంధ్ర-చిల్లకూరు: తీరప్రాంత గ్రామ ప్రజలకు అత్యవసర సమయంలో త్వరగా వైద్య సేవలు అందించేందుకు అనువుగా 24 లక్షల నిధుల తో అంబులెన్స్, డ్రైవర్, డీజిల్ మరియు వాహనం మెయున్టెనెన్సు జిందాల్ యాజమాన్యం భరించే విధంగా, ఆర్డీవో యం. కిరణ్ కుమార్ చేతుల మీదుగా గురువారం వరగలి ప్రాద మిక ఆరోగ్య కేంద్ర వైద్యుల పర్యవేక్షణ లో పనిచేసే ఏర్పాటు తో , వరగలి గ్రామ పెద్ద గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ యరటపల్లి జానకి రామిరెడ్డి సమక్షంలో, ప్రజాప్రతినిధులు హర్షధ్వానాల నడుమ ప్రారంభించారు. జేఎస్ పి ఫౌండేషన్ జిందాల్ పవర్ సిఎస్ఆర్ షల్లు జిందాల్ మాట్లాడుతూ 24 లక్షల అంబులెన్స్ వాహనం , 14 లక్షల తుఫాను సహాయక సామగ్రి ఈరోజు అందచేయడం జరిగింది అని అలాగే 12 లక్షలతో సోలార్ విద్యుత్ దీపాలు గ్రామాలలో ఎర్పాటు చేసామన్నారు. వరగలి హైస్కూల్ తో పాటు మరో రెండు గ్రామాలలో విద్యార్థులకు మాతమేటిక్సు , ఆంగ్ల బాష సబ్జెక్టులో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నా మన్నారు. తీరప్రాంత గ్రామాలలో ఒక గ్రామంలో రెండు ప్రదేశాలలో నెలక రెండు పర్యాయాలు ఉచిత వైద్య సేవలు, పరీక్షలు మరియు మందులు ఉచితం గా అందచేసేందుకు వైద్యులు, సహాయక సిబ్బంది ని నియమించామని తెలిపారు. సాధ్యమైనంత త్వరలో తీర ప్రాంతం గ్రామ ప్రజలకు తమ వంతు సాయం అందిస్తామని ప్రకటించారు. తాహాశీల్దారు శ్రీనివాసరావు, యంపిడివో సూర్య, వైద్యులు గీతామణి , రెడ్ క్రాస్ వైద్యులు ప్రతీత్ , ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు , సుల్తాన్ అహ్మద్ మన్సరి, హెచ్ఆర్ హెడ్ విల్సన్, సిఎస్ఆర్ జోబిన్ మాథ్యు , వరగలి యంపిటిసి దారా కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర " క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీటీడీ ఛైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగు జాతీయ దినపత్రిక విశాలాంధ్ర 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. తిరుపతి లోని పద్మావతి పురం లో తన నివాసంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, తిరుమల లో పనిచేస్తున్న విలేకరులు పాల్గొన్నారు.

షర్మిల రాకతో కాంగ్రెస్‌లో నూతనోత్తేజం

---- పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణస్వామి ----

విశాలాంధ్ర - పాకాల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీలో నూతనోత్తేజం నెలకొందని పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణస్వామి తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాలే తమకు శిరోధార్యమని షర్మిలతో కలిసి పార్టీని బలోపేతం చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే అంశంతో రానున్న ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీని గెలిపించుకోవడానికి కృషి చేస్తామని తెలియజేశారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారని ఆంధ్రప్రదేశ్ లో సైతం తమను ఆదరిస్తారన్న నమ్మకం ఉందని ఆశాబావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్వ వైభవానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

జాతీయ స్థాయి క్రీడాకారులకు జిల్లా ఒలింపిక్ సంఘం అభినందనలు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : స్థానిక శ్రీనివాస క్రీడా సముదాయంలో గురువారం ఉదయం తిరుపతి జిల్లా ఒలింపిక్ సంఘం మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు యలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆ.శ్రీధర్, జిల్లా క్రీడాధికారి సయ్యద్ సాహెబ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రాగుల హితేష్ ఈ నెల రెండవ తేదీ నుండి ఢిల్లీలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీలలో మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించగా, కె.శోభ గత నెల 21 నుండి 27 వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో జరిగిన సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ లో మన రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారన్నారు.భవిష్యత్తులో హితేష్,శోభ జాతీయ పోటీలలో మరింత రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలన్నారు.మన జిల్లాలో జాతీయ స్థాయి క్రీడాకారులకు ఎటువంటి సహాయసహకారాలు అందించడానికైనా జిల్లా ఒలింపిక్ సంఘం ఎప్పుడూ ముందుంటుందన్నారు.మరో అతిథి సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ తిరుపతిలో అన్ని రకాల క్రీడలకు కావాల్సిన సదుపాయాలు ఉన్నాయని, వాటిని తిరుపతివాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.హితేష్, శోభ జాతీయ పోటీలలో పాల్గొనడం చాలా సంతోషించ దగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ శిక్షకులు ఆది,బాక్సింగ్ శిక్షకులు కైలాష్, విజయమోహన్ రెడ్డి,ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కైలాస నాథ కోన హుండీ ఆదాయం

రూ. 99.196 వేల రూపాయలు ఆదాయం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణవనం మండలం అరణ్య కండ్రిగ గ్రామపంచాయతీకి చెందిన కైలాసనాద్ కోనలో గురువారం ఉదయం ఐదు నెలలకు సంబంధించి జరిగిన హుండీ లెక్కింపు ద్వారా 99,196 వేల రూపాయాల ఆదాయం వచ్చింది ఈ లెక్కింపులో చిత్తూరు నుంచి ఇన్స్పెక్టర్ ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణా నాయక్ పాలకమండలి ఛైర్మన్ ఈ సుబ్రహ్మణ్యం యాదవ్ ' విఆర్ఓ శ్రీనివాసులు.ఉప సర్పంచ్ మురళి ,అర్చకులు మహేంద్ర శర్మ పోలీస్ భాస్కర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.